మొదటి పేజీ తరువాయి

జస్టిస్ యశ్వంత్ వర్మపై కొలీజియం కీలక నిర్ణయం

గుర్తించారు. ఈ నగదుకు ఆయన, తన కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని జస్టిస్ వర్మ స్పష్టం చేశారు. ఈ సంఘటన తన ప్రతిష్ఠను దెబ్బతీసిందుకు జరిగిన కుట్రలో భాగమని ఆయన పేర్కొన్నారు. 1969లో అలహాబాద్‌లో జన్మించిన జస్టిస్ యశ్వంత్ వర్మ.. 2014లో అలహాబాద్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆయన 2021లో ఢిల్లీ హైకోర్టుకు నియమితులయ్యారు. జస్టిస్ వర్మ నివాసంలో కనుగొనబడిన నగదు వ్యవహారం నేపథ్యంలో సుప్రీంకోర్టు మరింత దర్యాప్తు అవసరం అని తెలిపింది. దీనిపై విచారణ నిమిత్తం శనివారం రాత్రి ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ సమర్పించారు. ఈ నివేదికను పరిశీలించిన తర్వాత.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు తిరిగి బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. జస్టిస్ వర్మపై వేసిన ఆరోపణలను పరిశీలించేందుకు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఈ వివారంపై మరింత దర్యాప్తు చేయనుంది.

పార్లమెంట్ క్యాంటీన్‌లో అరకు కాఫీస్టాల్

నుంచి కాఫీ స్టాల్స్ అందుబాటులోకి వచ్చాయి.. కాఫీ స్టాల్స్ ప్రారంభం కోసం రెండ్రోజుల ముందే గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. ఏపీ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కూడా అక్కడే ఉన్నారు. అరకు కాఫీకి ఈ స్థాయి గుర్తింపు రావడం ఎంతో ఆనందగా ఉందన్నారు. ఏపీ గిరిజనుల కష్టాన్ని ప్రపంచం గుర్తించలేకున్నందుకు గర్వంగా కూడా ఉందని తెలిపారు. గిరిజనులకు ఉపాధి కల్పించి, వారి కాఫీని ప్రమోట్ చేయడానికి చంద్రబాబు నిర్ణయం మేరకు ఇక్కడ కాఫీ స్టాల్ ఏర్పాటు చేశామని మంత్రి రమ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ కాఫీ రుచి చాలా బాగుందని కేంద్రమంత్రి కిరణ్ రిజు తెలిపారు. మంత్రి పీయూష్ గోయల్ కూడా అరకు కాఫీని అభినందించారు. మనమంతా ఈ కాఫీని ప్రమోట్ చేయాలన్నారు. అరకు కాఫీ కోసం చంద్రబాబు ఇప్పటికే ఎక్కడికి వెళ్లినా ప్రమోట్ చేస్తున్నారు.

ఏపీ ఉద్యోగులకు శుభవార్త

భాతాల్లో నిధులు జమ అవుతున్నాయి మంగళవారం లేదా బుధవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. బకాయిలు జమ అవుతున్నాయని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు ఈ మేరకు ధృవీకరించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విడుదలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ. 6,200 కోట్లు చెల్లించాలని సీఎం నిర్ణయించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. సీపీఎస్, జీపీఎఫ్, ఏపీజీఎఐ కింద ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ రూ.6,200 కోట్లు విడుదల చేసింది. కాగా జనవరిలోనూ రూ.1,033 కోట్లు బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం చెల్లించిన సంగతి తెలిసిందే. కాగా దీన్ని ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్ల పెండింగ్ బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలిచ్చడంపై ఏపీ జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులు ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

అమరావతిలో అంతర్జాతీయ స్థాయి వర్సిటీ

మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. జీఎన్‌యూతో ఒప్పందం రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని పేర్కొన్నారు. గ్లోబల్ ఉన్నత విద్య ప్రమాణాలను మెరుగుపర్చడం, గ్లోబల్ ఎక్స్‌పోజర్, పాఠ్యాంశాలను మెరుగుపర్చడం, అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడం, పరిశోధన, నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యమని లోకేశ్ వెల్లడించారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన టెక్నాలజీ, బిజినెస్, హెల్త్ కేర్ రంగాల్లో విద్యార్థులకు జీఎన్‌యూ నైపుణ్యాలను అందిస్తుందన్నారు.

బోరుగడ్డకు పోలీసుల షాక్

లొంగిపోలేదో వివరణ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో బోరుగడ్డ దరుకునపడ్డాడు. వాస్తవానికి బోరుగడ్డ లొంగిపోవాల్సిన తేదీ సాయంత్రం లొంగిపోకుండా ఆ తర్వాత రోజు ఉదయం రాజమండ్రి జైలుకు వచ్చి సరెండర్ అయ్యారు. దీంతో రాజమండ్రి జైలు అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగానే పోలీసులు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఇవాళ విచారణ సందర్భంగా బోరుగడ్డ అనిల్ కుమార్ తప్పుడు మెడికల్ సర్టిఫికెట్ తీసుకుని దాని ఆధారంగా మధ్యంతర బెయిల్ గడువు పొడిగించుకున్నారంటూ పోలీసులు చేసిన ఆరోపణలపై సీల్డ్ కవర్ లో ఆధారాలు సమర్పించాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో పోలీసులు బోరుగడ్డ అనిల్ కుమార్ తప్పి అనారోగ్యంపై మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చిన వ్యవహారంలో డాక్టర్ వివరాలు, ఇతర పత్రాలు సమర్పించేందుకు సిద్ధపడుతున్నారు.

ఎంపీలకు భారీగా పెరిగిన వేతనాలు

పెంచడం విశేషం. ప్రమ్మీల్లుణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లను కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు- సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది.

పేదలకు అండగా నిలవడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సమావేశంలో పీ4 విధానానికి తుదిరూపు ఇచ్చారు. పేదలకు అండగా నిలిచేవారు మార్గదర్శకులని, లబ్ధి పొందేది బంగారు కుటుంబం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నదని తెలిపారు. 2029 కల్లా పేదరికాన్ని నిర్మూలించాలనేది ప్రభుత్వ సంకల్పమని సీఎం స్పష్టం చేశారు. సంపన్నులు-పేదలను ఒకే దోటకు చేర్చడమే లక్ష్యంగా పీ-4 విధానాన్ని రూపొందించినట్లు చంద్రబాబు తెలిపారు. ఆ విధానంలో భాగస్వాములు కావడానికి ఎన్నారైలతో సహా ఎవరైనా స్పచ్ఛందంగా ముందుకు రావొచ్చన్నారు.

ఈ విధానం అమలు తీరుపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీ4 అమల్లో భాగంగా.. తొలుత గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిపొందే కుటుంబాల జాబితా రూపొందిస్తారు. ఉగాది పండుగ రోజు అమరావతిలో పీ-4 విధానాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం చెప్పారు. పేదరిక నిర్మూలన కోసం ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పథకాలూ ఎలాంటి సంబంధం లేదని చంద్రబాబు తెలిపారు.

నేటినుంచి రెండురోజులు కలెక్టర్ల సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

నిమిషాలు వాటిపై చర్చించనున్నారు.. తమ జిల్లాల్లో విభిన్న సమస్యలను కలెక్టర్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురానున్నారు. మొదటి రోజు భూముల వ్యవహారాలు, భూ సర్వేపై సీఓఎంటి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. ఇప్పటికే రాష్ట్రంలో గత 5నెల్ల అనేక అక్రమాలు జరిగాయని భావించిన ప్రభుత్వం.. భూ ఆక్రమాలు చోటు-చేసుకున్న జిల్లాలలో జిల్లా ఇంచార్జ్ మంత్రులు నుంచి నివేదికలను గత సమావేశంలో కోరారు.. ఈ సమావేశంలో వాటిపైన చర్చిం చనున్నారు.. ఏటికో పాటు- నగర వనాలు, పచ్చదనం, ఎకో టూరిజంలందుకి అంశాలపై అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. సంక్షేమ పథకాల అమలుపై ఆయా శాఖల కార్యదర్శుల ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. పీ4 కార్యక్రమంపై ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి వివరించ నున్నారు.. ఇక, వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనుల వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. మరోవైపు, సీఎం చంద్రబాబు కీలకంగా భావిస్తున్న సీఎం. సూర్య ఘర్ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో పది వేల రూఫ్-టాప్ సోలార్ ప్యానళ్లు ఏర్పాటు- ప్రణాళిక పై ఇంధన శాఖను కూడా నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిలే విజయానంద్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. తన తొమ్మిది నెలల పరిపాలన తీరుతెన్నులపై ప్రజాభిప్రాయాన్ని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వివరించనున్నారు. రెండో రోజు సాయంత్రం 5 గంటల తరువాత గంట సేపు శాంతిభద్రతల పై చర్చించనున్నారు. సీఎం ముగింపు ఉపన్యాసం చేయనున్నారు.. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెడుతోంది.. గంజాయి.. మాదక ద్రవ్యాలు.. డ్రగ్స్ ఇలాంటి వాటి విషయంలో సీరియస్ యాక్షన్ ఉండాలని ఎస్పీలకి సీఎం దిశా నిర్దేశం చేయనున్నారు...

రూ.5258.68 కోట్లతో టిటిడి వార్షిక బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

పాలకమండలి సోమవారం వైస్రాయ్ టీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశం అయింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీవారి ట్రస్టులో పాటు నూతనంగా ఏర్పాటు చేయబోయే మరో ట్రస్టు ద్వారా వచ్చే విరాళాలతో ఈ ఆలయాలను నిర్మిస్తామని అన్నారు. శ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేకంగా కమిటీని నియమిస్తున్నామని చెప్పారు. శ్రీవారి ఆస్తులకు సంబంధించి న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్థులను తొలగిస్తామని ప్రకటించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలరాజధానులోట్ శ్రీవారి ఆలయాలు నిర్మిస్తామని, ఇందుకు ఇప్పటికే పలువురు సీఎంలు ఆలయ నిర్మాణాలకు ఆమోదం తెలిపారని గుర్తుచేశారు. ఏపీలో పలు కోట్ల నిలిచిపోయిన దేవాలయాలను పునర్ నిర్మించాలని ఈ సమావేశంలో నిర్ణయించామని నాయుడు వెల్లడించారు. పోటు కార్మికులకు జీఎస్టీ భారం లేకుండా జీతం రూ.43 వేలు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. సైన్స్ సిటీకి కేటాయించిన 20 ఎకరాల స్థలాలను రద్దు చేశామన్నారు. ఉద్యోగులకు మూడు నెలలకు ఒక్కసారి సువధం ద్వారా దర్శనం కల్పిస్తామని ప్రకటించారు. లైసెన్స్ లేని హోకర్లకు నిర్మాలనకు రెవెన్యూ, విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉద్యోగుల నేమ్ బ్యాడ్జీలు ఏర్పాటుపై అధ్యయనం చేశామని తెలిపారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు గతంలో మాదిరిగానే ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సూచించామని చెప్పారు. తిరుపతి గంగమ్మ, తలకోన, కర్నూల్ జిల్లాలో బుగ్గ, అనకాపల్లిలోని ఉపమాక, ధర్మవరం, తెలంగాణలోని కొండగల్, సికింద్రాబాద్, కరీంనగర్‌లలో నూతనంగా ఆలయాలు నిర్మిస్తున్నామని ప్రకటించారు. 180 మంది కాంట్రాక్టు లెక్చరర్‌లకు జీత భత్యాల పెంపుపై కమిటీ వేశామని చెప్పారు. ఏకలాంగులు, వృద్ధులకు అఫ్‌లైన్‌లో టికెట్ జారీపై కమిటీ వేశామని అన్నారు. పాత ఆగమ సలహా మండలిని రద్దు చేశామని.. త్వరలోనే నూతన కమిటీని నియమిస్తామని స్పష్టం చేశారు. శ్రీనివాసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి కోటి రూపాయలు నిధుల మంజూరు చేశామని అన్నారు. గుగుల్ సంస్థ ద్వారా తిరుమల కార్యకలాపాల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తున్నట్లు బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి...

అధికారులు అర్జీదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలి...

జిల్లా స్థాయి పీజీఆర్‌ఎస్‌కు 133 అర్జీలు నమోదు.. జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ.

విజయవాడ, మార్చి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా (పిజిఆర్‌ఎస్) అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ప్రజల నుండి 133 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్‌ఎస్ లో నమోదవుతున్న అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కార చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్జీలు ఏ స్థాయిలోనూ పెండింగ్ ఉండరాదన్నారు. అర్జీదారుల సమస్యను అధికారులు ఓపిగ్గా విని పరిష్కార మార్గాన్ని తెలపాల్సిన బాధ్యత ఉందన్నారు. సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. అర్హతను పరిశీలించాలి, అనర్హత ఉంటే తగిన కారణాలను అర్జీదారునికి వివరించాలన్నారు. పరిష్కారమైన అర్జీదారులతో ఐవీఆర్‌ఎస్ ద్వారా ఉన్నతాధికారులు వారి సంతృప్తి స్థాయిని తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను అవసరమైతే సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి పరిష్కారం ఉండాలన్నారు. గడువులోగా పరిష్కరించాల్సిన అర్జీలపై అధికారులు దృష్టి పెట్టాలని, గడువు తీరిన అర్జీలు ఏ శాఖలోనూ పెండింగ్ ఉండరాదని కలెక్టర్ అన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఐజిఆర్‌ఎస్ దరఖాస్తులపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రజల నుంచి 133 అర్జీలు రాగా రెవెన్యూ శాఖకు సంబంధించి 41, పోలీస్ 21, యుంఎయిడి 17, పంచాయతీరాజ్ 11, డిఆర్‌డిఏ 5, ఉపాధి కల్పన 5, సర్వే 5, సహకార సంఘం 4, పౌరసరఫరాలు 3, హెల్త్ 3, ఏపిసిపిడిసిఎల్ 2, విద్యుత్ ప్రత్యేచారంతల సంక్షేమం 2, పశుసంవర్థక శాఖ 2, వ్యవసాయం 2, వాణిజ్య పనులు 1, ఆర్‌టబ్ల్యుఎస్ 1, ఇరిగేషన్ 1, నైపుణ్య అభివృద్ధి 1, మార్కెటింగ్ 1, బిసి కార్పొరేషన్ 1, మత్స్య 1, విద్యా 2. ఇతాన 1 విభాగాలకు అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ యం. లక్ష్మీనరసింహ, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి. జ్యోతి, ఏసిపి కె వెంకటేశ్వరరావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రబీ ధాన్యం కొనుగోలుపై శిక్షణ కార్యక్రమాలు..

జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



విజయవాడ, మార్చి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): ఈ ఏడాది రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ళు పై ఈ నెల 25 నుండి 27వ తేదీ వరకు డివిజన్ మండల స్థాయిలో సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.

రైతులకు ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను చెల్లించి ధాన్యం కొనుగోళ్ళను చేసే విధంగా జిల్లాలోని తిరువూరు, నందిగామ, మైలవరం, విజయవాడ డివిజన్ స్థాయిలో రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కె) సేకరణ సహాయక సిబ్బంది (ఏఎస్ఏ) శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

శిక్షణ లో భాగంగా ఈనెల 25వ తేదీ మంగళవారం తిరువూరు డివిజన్ పరిధిలోని ఏ కొండూరు, గంపలగూడెం, తిరువూరు, రెడ్డిగూడెం, విస్సన్నపేట మండలాల 41 రైతు సేవా కేంద్రాల పరిధిలోని సిబ్బందికి తిరువూరు వాహిని కళాశాలలోను,

26వ తేదీన నందిగామ డివిజన్ పరిధిలోని జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, నందిగాము, వత్సవాయి, చందర్లపాడు, వీరులపాడు మండలాల 41 రైతు సేవా కేంద్రాల పరిధిలోని సిబ్బందికి నందిగాము కెవికె కళాశాలలోను

27వ తేదీన విజయవాడ డివిజన్ పరిధిలో విజయవాడ రూరల్, నార్త్, ఇబ్రహీంపట్నం జి. కొండూరు, మైలవరం మండలాల 25 రైతు సేవా కేంద్రాల పరిధిలోని సిబ్బందికి మైలవరం జిల్లా పరిషత్ హైస్కూల్ లో నందిగాము డివిజన్ పరిధిలోని సిబ్బందికి హనుమాన్ జంక్షన్ మండలం పునాదిపాడు లోని కృష్ణా జిల్లా పరిషత్ హైస్కూల్ లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణలో అయా క్షేత్రస్థ రైతు సేవా కేంద్రాల టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఇన్‌చార్జ్‌లు పాల్గొనాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

జడ్జి యశ్వంత్ అవినీతిపై చర్చకు రాకుండా బిజెపి కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఎంపి ప్రియాంక గాంధీ న్యాయ్యాన్యాయం. సభ నాయిదా పడిన అనంతరం ఆమె పార్లమెంట్ ఎదుట మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలోని ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు రిజర్వేషన్ల అంశాన్ని లోక్‌సభలో బిజెపి సభ్యులు లేవనెత్తిన సంగతి తెలిసిందే. ముస్లింలకు రిజర్వేషన్ల కల్పించేలా రాజ్యాంగాన్ని మార్చాలని ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ సూచించారని బిజెపి ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను శివకుమార్ తోసిపుచ్చారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇచ్చేందుకు రాజ్యాంగాన్ని సవరించాలని తాను ఎప్పుడూ చెప్పలేదని అన్నారు. కర్ణాటక ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు రిజర్వేషన్ల అంశంపై అధికారి, ప్రతిపక్షాల మధ్య వాగ్వివాదం జరగడంతో .. సోమవారం మధ్యాహ్నం లంచ్ సెషన్‌కు ముందు ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించకుండానే రాజ్యసభ నాయిదా పడిన సంగతి తెలిసినదే.

క్యాన్సర్ విజృంభణపై ప్రభుత్వం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఇంటింటి సర్వే చేస్తూ వైద్య సేవలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించింది. తాజాగా వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కీలక విషయాలు వెల్లడించారు. రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కొంత కాలంగా జరుతున్నాయన్నారు. ఇప్పటికే నాలుగు లక్షల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు.అసర్వర్వి మెమ్మోగ్రఫీ బలభద్రపురం క్యాన్సర్ బాధితులకు సంబంధించి ప్రస్తావించారు. 30కి పైగా టీంలను బలభద్రపురం పంపడం జరిగిందని అన్నారు. గత మూడేళ్ళలో బలభద్రపురంలో క్యాన్సర్ కారణంగా 19 మంది మరణించారు. ఇప్పుడు 32 సస్పెక్టడ్ క్యాన్సర్ కేసే లు ఉన్నాయి. దేశంలో 14 లక్షలకు పైగా క్యాన్సర్ కేసే లు ఉన్నాయి.. ఏపీ లో 73 వేల క్యాన్సర్ కేసే లు నమోదు అయ్యాయని తెలిపారు. ?పది వేల జనాభా ఉన్న గ్రామంలో 16 క్యాన్సర్ కేసులు ఆపరేజ్ న ఉండాలి. కానీ బలభద్రపురంలో అసాధారణ పరిస్థితి లేదు. క్యాన్సర్ పై ప్రచారిపప్పుడు అవగాహనా కార్యక్రమాలు కల్పిస్తున్నాం. ఏ హెచ్ సి లో మెడికల్ ఆఫీసర్ లకు ట్రైనింగ్ ఇస్తాము. మెడికల్ ఆఫీసర్ లు గుర్తించిన తర్వాత మళ్ళీ క్యాన్సర్ పరీక్షలు ఉంటాయి. ఆ తర్వాత తగిన చికిత్స ఉంటుంది.. ప్రాథమిక దశలో గుర్తిస్తే సరైన చికిత్స అందుతుందని తెలిపారు.

స్వార్థం కోసమే నా తప్పుడు ఆరోపణలు

ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

విజయవాడ, మార్చి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): మాజీ మంత్రి విదరల రజిని చేసిన వ్యాఖ్యలపై టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు స్పందించారు. ఈ సందర్భంగా సోమవారం అయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తమ ఇంట్లోనూ మహిళలు ఉన్నారు, మావాళ్ళకు ఒక న్యాయం, బయటివారికి ఒక న్యాయం ఉండదని అన్నారు. ఫోన్ డేటా, భూమూల విషయాలపై ఆరోపణలు చేశారని, 40 ఏళ్లుగా విజ్ఞాన్ విద్యాసంస్థలు నడుపుతున్నామని, ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఒక్క ప్రాంతంలో తమకు భూమి కావాలని ప్రభుత్వాన్ని అడగలేదన్నారు. అమరావతిలో అనేక విద్యాసంస్థలు భూమికోసం దరఖాస్తు చేసుకున్నారుని, తమ వైపు నుంచి ఇప్పటి వరకు ఎలాంటి దరఖాస్తు చేయలేదని శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వేలం వేస్తే మిగతా వారితో పాటు పాల్గొని అధిక ధర చెల్లించి భూమిని పొందామని తెలిపారు. ఇదంతా రజినీతో వచన మాట్లాడించారో తనకు బాగా తెలుసునని అన్నారు. ఒకరిని విమర్శించే ముందు వివరాలు తెలుసుకోవాలని నిజాలు తెలుసుకోకుండా మాట్లాడితే నవ్వులపాలవుతారని అన్నారు. విదరల రజిని మాదిరిగా బబద్నాలు చెప్పలేనన్నారు.

అమెరికాలో తెలుగు యువకుడి దారుణం

ఉద్యోగం పోవడంతో యువకుడి ఆత్మహత్య

విజయవాడ, మార్చి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): అమెరికాలో ఉంటూ ఉద్యోగం పోయిందనే బాధతో, ఆర్థిక ఇబ్బందులతో ఓ తెలుగు యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని మృతదేహాన్ని స్వదేశంకు తీసుకువచ్చేందుకు విరాళాలు కావాలని అతని సోదరుడు పెట్టిన పోస్టుతో ఈ విషయం బయటకు వచ్చింది. కృష్ణ జిల్లా గుడివాడ రూరల్ దొండపాడుకు చెందిన అభిషేక్ కొల్లి, అతని సొందరుడు అరవింద్‌తో కలిసి పదేళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడ ఉద్యోగం చేస్తున్నారు. ఏడాది కిందట అతనికి వివాహం జరిగింది. భార్యతో కలిసి అరిజోనా రాష్ట్రం ఫీనిక్స్‌లో ఉంటున్నాడు. అయితే జీవిత కాలంలో అభిషేక్ ఉద్యోగం పోయింది. దీంతో అప్పుకు ఇబ్బందులు వచ్చాయి. ఆ ఇబ్బందులు తట్టుకోలేక.. డిప్రెషన్‌లోకి వెళ్లిన అతను శనివారం ఇంటి నుంచి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు.

JM FINANCIAL

JM ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్ట్ కంపెనీ లిమిటెడ్

రజిస్ట్రేటెడ్ గుర్తింపు నెం. U67190MH2007PLC174287

రిజిస్ట్రేటెడ్ ఆఫీస్: 78 లంబాన్స్, నిలయ్, అత్మారామ్ జంతా మార్గ్, ప్రభాదేవి, ముంబయి - 400 025

అధికృత అధికారి : సింధూజా పిల్లి, ఇ-మెయిల్ : queries.arc@jmfl.com

ఫోన్ : 022 6224 1661, వెబ్‌సైట్ : jmfinancialarc.com

స్థిరాస్తులు మరియు చర ఆస్తుల అమ్మకానికి నోటీసు (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క నియమం 8(6), నియమం 6(2) మరియు నియమం 9(1) యొక్క నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటర్స్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 ("SARFAESI చట్టం") లోని నియమాలు 8(6) నిబంధన, నియమాలు 6(2) నిబంధన మరియు నియమాలు 9(1) నిబంధనతో చదవబడిన అర్జాత ఆస్తుల అప్పుల ఫైనాన్షియల్ మరియు భద్రత బకాయి 2002 ("ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు") కింద స్థిరాస్తుల మరియు చరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ప్రజలకు మరియు ముఖ్యంగా మహమ్మద్ నహీమా ("రుణగ్రహీత") మరియు మొహమ్మద్ ఫాత్మాన్ ("సహ-రుణగ్రహీత")కు నోటీసు ఇవ్వబడింది. JM ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్ట్ కంపెనీకి తనఖా పెట్టబడిన/భద్రత చేయబడిన స్థిరాస్తులు దిగువ పేర్కొనబడిన మొత్తం 2022 బకాయి రుణమొత్తాన్ని క్లిష్ట (సెక్యూర్డ్ క్రెడిటర్) JMFARC యొక్క అధికృత అధికారి 20.09.2024న పేర్కొన్న అప్పుల భారాన్ని స్వాధీనం చేసుకున్నారు మరియు 05.05.2025కి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య HL/0053/H/13/000136 నెంబరు గల లోన్ ఖాతా బకాయిల రికవరీ కోసం "ఉన్న చోట ఉన్నట్లుగా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "పని ఉన్న అక్కడ ఉన్నది ఉన్నట్లుగా" ప్